## పాముకాటులో యువకుడి మృతి

**పాపన్నపేట, మార్చి 20, ప్రభాతవార్త:** పాము కాటుతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన దౌలపూర్‌లో ఆదివారం రాత్రికి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. వడ్ల అశోక్ (32) తన కుటుంబ సభ్యులతో కలిసి మండల కేంద్రమైన పాపన్నపేటలో నివాసం ఉంటూ ఆటోను తోలుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఎప్పటి మాదిరిగానే ఆటోను తొలి ఆదివారం రాత్రికి ఇంటికి చేరుకుని అందరితో కలిసి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించారు. నిద్రిస్తున్న తరుణంలో పాము చేతికి కాటు వేసి వెళ్లిపోగా మేలుకువ వచ్చిన అశోక్ ఏదో కరిచిందని అనుమానం వేసి లైట్లు వేసి పరిశీలించిన ఏమి కానరాకపోవడంతో కుటుంబ సభ్యులు తిరిగి నిద్రపోయారు. అశోక్ బాధతో అవస్థలు పడుతూ అస్వస్తతకు గురికాగా భార్యతో అశోక్ నొప్పిస్తుందని పేర్కొనగా అశోక్ సోదరుడు లింగంకు భార్య గంగమణి ఫోన్‌లో సమాచారం అందించగా వెంటనే అశోక్ సోదరుడు అశోక్‌ను ఆటోలో మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స అందుకుంటూ సోమవారం ఉదయం తిరిగిరాని లోకాలకు చేరిపోయినట్లు పేర్కొన్నారు. మృతుడికి భార్య గంగమణి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## బొప్పన్‌పల్లిలో బీరప్ప జాతర

బీరప్పకు బోనాలు తీసుకువెళ్తున్న దృశ్యం

**ఝరాసంగం, మార్చి 20, ప్రభాతవార్త:** మండలంలోని బొప్పన్‌పల్లి గ్రామంలో బీరప్ప జాతర ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో నిర్వహించిన జాతర ఉత్సవాలకు గ్రామ ఆడపడు చులు తమ పిల్లా పాపలతో గ్రామానికి చేరుకోవ డంతో గ్రామంలో పండగ వాతవరణం కానవచ్చిం ది. జాతర ఉత్సవాలను పురష్క రించుకుని బోనాలు నిర్వహించారు. జాతర ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారికి కళ్యాణోత్సవ కార్యక్ర మం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో గొల్ల విఠల్, బొల్ల మొగులయ్య, అంజన్న, శేకర్, రాములు, పాపయ్య పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఈ-పంచాయతీ ఆపరేటర్లు

## ఉద్యోగ భద్రత, పేస్కేల్ కల్పించాలి

**ఈ-పంచాయతీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌గౌడ**

**జగదేవ్‌పూర్, మార్చి 20 (ప్రభాతవార్త):** సిద్దిపేట జిల్లాలోని ఆయా మండలాల్లో ఈ-పంచాయతీ వ్యవస్థలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు జిల్లా ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్‌ను కలిసి ఈ-పంచాయతీ ఆపరేటర్ల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఈ-పంచాయతీ అధ్యక్షుడు పులుగారి నవీన్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడు మంద లక్ష్మణ్‌లు మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా ఈ-పంచాయతీ వ్యవస్థలో పనిచేస్తూ మండలాలలో ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలన్నింటిని అంతర్జాలంలో నమోదు చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పల్లె ప్రగతి, ఈ గ్రామ స్వరాజ్, ఆసరా పథకాలను విజయవంతం చేయడంలో ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా కీలక పాత్ర పోషిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల్లో జనన, మరణాలను అంతర్జాలంలో పొందుపరుస్తూ ధృవీకరణ పత్రాలను అందజేస్తున్నామని, ఇంటి నిర్మాణానికి అనుమతులు, వ్యాపార దుకాణదారుల లైసెన్స్‌లను ఆన్‌లైన్ ద్వారా అందిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు విజయవంతం చేస్తున్నామని, అలాంటి మాకు ప్రభుత్వం మా సేవలను గుర్తించి మాకు ఉద్యోగ భద్రత కల్పించి పేస్కేలుతో పాటు ఈఎస్, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, తమకు పనికి తగిన వేతనం అందించి ఆదుకోవాలని వారు కోరారు. సంఘం ప్రధాన కార్యదర్శి బరిగె నర్సింలు, కోశాధికారి సంతోష్, సభ్యులు పర్శరాములు, రాజేందర్, స్వామి, ముత్యం, నవీన్, నాగరాజు, సుభాష్, కిషన్, సోయెల్, పవన్, బాల్‌నర్సయ్య, మహేష్, ఎల్లయ్య, కృష్ణ, రాజు, బాలు, ఫనీంద్ర, ఎల్లేష్, మహిళా నాయకులు శాలిక, ప్రసన్న, రాణి, స్రవంతి, సమత పాల్గొన్నారు.

## రూ.25 కోట్లా 46 లక్షలతో దుబ్బాక పట్టణ వార్షిక బడ్జెట్

వార్షిక ఆదాయ సమావేశంలో అదనపు కలెక్టర్, చైర్ పర్సన్

**దుబ్బాక, మార్చి20, ప్రభాతవాత్త:** 2023-2024 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.25 కోట్ల 46 లక్షలతో దుబ్బాక పట్టణ వార్షిక బడ్జెట్‌ను దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి అధ్యక్షతన సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ మూజమిల్ ఖాన్ సమక్షంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి సోమవారం ప్రవేశపెట్టడం జరిగింది. బడ్జెట్‌కు సంబందించిన వివరాలను ఇలా ఉన్నాయి. ప్రభుత్వ గ్రాంట్లు, మున్సిపల్ ఆదాయం, డిపాజిట్లు మొత్తం కలిపి రూ. 25 కోట్ల 46 లక్షల ఆదాయం సమకూరుతుంది. అంచన వ్యయం రూ. 25 కోట్ల 42 లక్షలు ఖర్చు కాగా రూ.4 లక్షల 16 వేలు మిగులు బడ్జేట్‌ను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణబాలకిషన్‌గౌడ్, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**-మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహన చేసిన కాంగ్రెస్ నాయకులు**

మంత్రి హరీష్‌రావు క్యాంప్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న కాంగ్రెస్‌నాయకులు

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి బాధ్యులు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నాయకులు దరిపల్లి చంద్రం,ఆంక్షరెడ్డి,సూర్యవర్మ,అత్తు ఇమామ్‌లు డిమాండ్ చేశారు.సోమవారం రోజున సిద్ధిపేటలోని బ్లాక్ ఆఫీస్ చౌర స్తా వద్ద పేపర్ లీకేజీ ఘటనను నిరసిస్తూ ఆ పార్టీ పట్టణ అధ్య క్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ చిత్రపటాన్ని దగ్ధం చేశారు. అనంతరం మంత్రి హరీష్‌రావు క్యాంప్ కార్యాలయాన్నిముట్టడించారు.కార్యాలయ ముట్టడికి ప్రయత్నించిన నాయ కులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం కోసం నిరుద్యోగులు పైసాపైసా కూడబెట్టి కోచింగ్ సెంటర్లకు వెళ్లారని,వారి ఆశలపై ప్రభుత్వం నీళ్ళు చల్లిందని మండిపడ్డారు. ఈ విషయంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మజార్ మాలిక్, కలేముద్దిన్,మండల అధ్యక్షుడు శంకర్, బిక్షపతి, రాంచంద్రం, మధు,గయాజుద్దిన్,రవద్, మల్లేశం, అజ్జుయాదవ్, జాకీర్, నర్సా రెడ్డి, సద్దాం, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోండి

సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**- జవాబుదారీగా పనిచేయండి.. అగ్రగామిగా నిలవండి**
**- గంజాయి విక్రయదారులపై ఉక్కుపాదం**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**పటాన్‌చెరు, మార్చి20 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అందజేస్తున్న నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెలేనమహిపాల్‌రెడ్డి అధికారులకు, ప్రజాప్రతి నిధులకు సూచించారు. సోమవారం పటాన్‌చెరు ఎంపీపీ సుష్మశ్రీ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పటాన్‌చెరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సీడీఎఫ్ ద్వారా మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకోవడంలో పలు గ్రామ పంచాయితీలు వెను కబడి ఉండడం వల్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత గ్రామ సర్పంచులు, పాలక మండలి సభ్యులు, అధికారులు సత్వరమే నిధుల వినియోగానికి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల వినియోగంలో పటాన్‌చెరు నియోజకవర్గం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఖాళీ స్థలం ఉండి ఇల్లు కట్టుకునే నిరుపేదలకు ప్రభు త్వం త్వరలోను మూడు లక్షల రూపాయలు అందించనుందని తెలిపారు. దళితుల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన దళితబంధును సైతం నియోజకవర్గ వ్యాప్తంగా అందించను న్నట్లు తెలిపారు. ఇస్నాపూర్, రుద్రారం, ముత్తండి, చిట్కుల్ తదితర ప్రాంతాల్లో గంజాయి క్రయ విక్రయాలు పెద్దఎత్తున సాగుతున్నాయని స్థానిక ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకురాగా, గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. క్రిమినల్ కేసులు నమోదు చేసి పూర్తి స్థాయిలో కట్టడి చేయాలని సూచిం చారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సుప్రజా వెంకటరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, తహశీల్దార్ పరమేశం, ఎంపీడీవో బన్సీలాల్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గన్నారు.

నేలకొరిగిన జొన్న పంట దృశ్యం

## నేలకొరిగిన పంటలు.. అయోమయంలో రైతులు

**న్యాల్‌కల్, మార్చి 20, ప్రభాతవార్త:** ఇటీవల ఈదురుగాలులతో, వడగండ్లతో కురిసిన వర్షాలకు అందరికి అన్నం పెట్టే అన్నదాత ఆశలు కుదేలయ్యాయి. మండలంలోని ఆయా గ్రామాల్లో కురిసిన వర్షాలతో చేతి కందివస్తున్న పంటలు నేలకొరగగా మామిడి, టామాల, ఉల్లిగడ్డ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మండలంలోని ఆయా గ్రామాల్లో కురిసిన వర్షాలతో పంటలు నష్టపోయిన వివరాలను మండల వ్యవసాయ అధికారి లావణ్య వ్యయసాయ విస్తీర్ణ అధికారులతో సర్వే చేయించి పంట నష్ట వివరాలను లెక్చించారు. మండల వ్యవసాయ అధికారిణి ఎన్ లావణ్య కథనం ప్రకారం.. మండలంలోని 30 గ్రామాల్లో మొక్కజొన్న, జొన్న, గోదుమ, పప్పుధాన్యాలు 187 ఎకరాల్లో నష్టపోయినట్లు గుర్తించామన్నారు. మండలంలోని 11 గ్రామాల్లో 139 రూతులు సాగు చేస్తున్న 65 ఎకరాల్లో సాగు చేస్తున్న హార్టికల్చర్ పంటలైన మామిడి, ఉల్లిగడ్డ, టమాల తదిరత పంటలు నష్టపోయినట్లు గుర్తించామన్నారు. పంట నష్టపోయిన వివరాల నివేదికను జిల్లా అధికారులకు పంపడం జరుగుతుందని ఏఓ లావణ్య పేర్కొన్నారు.

**పదేళ్లు దాటిన ఆధార్ కార్డులను**

# నవీకరణ చేసుకోవాలి : కలెక్టర్

**మెదక్ అర్బన్, మార్చి20 ప్రభాతవార్త:** పదేళ్ల వ్యవధి దాటిన ఆధార్ కార్డులను నవీకరణ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. అప్‌డేట్ చేసిన ఆధార్‌కార్డు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. సోమవారం కలెక్టరేట్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి సమీక్షిస్తూ వివిధ ప్రభుత్వ పథకాలకు, బ్యాంకు సేవలకు అటంకాలు లేకుండా ఉండేందుకు గాను 2014 కంటే ముందు ఆధార్‌కార్డు పొంది ఇప్పటి వరకకు ఒక్కసారి కూడా అప్‌డేట్ చేసుకోని వారు వెంటనే నవీకరణ చేసుకోవాలని సూచించారు. నేడు అన్ని రంగాల్లో ఆధార్‌ను ప్రమాణికంగా గుర్తిస్తూ అడుగుతున్నారని, ఆధార్ కార్డు నవీకరణతో పాటు నూతనంగా ఆధారర్ కార్డు పొందుటకు గాను ఆధార్ కేంద్రాలే గాక కామన్ సర్వీస్ కేంద్రాలతో పాటు బ్యాంకులు, పోస్ట్ ఆఫీసులు, బీఎస్ఎన్ఎల్ తదితర వాటిల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఉచితంగా సేవలు పొందవచ్చన్నారు. జిల్లాలో మరో ఏడు ప్రాంతాల్లో కామన్ సర్వీస్ కేంద్రాల ఏర్పాటుకకు ప్రాంతాలను గుర్తిస్తే అనుమతి మంజూరు చేస్తామని కలెక్టర్ సీఎస్‌సీ అధికారులకు సూచించారు. నవీకరణపై అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మండల పరిషత్ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు అవగాహన కల్పించడంతో పాటు అంగన్వాడీ సూపర్‌వైజర్ల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆధార్ కార్డులో పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి వివరాలను సంబంధిత ధృవపత్రతాలతో అప్‌డేట్ చేసుకోవాలన్నారు. నవీకరణ చేయుటలో తగు సలహాలు, సహాయం కోసం 1947 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయవచ్చని లేదా మైఆధార్. యూఐడీఏఐ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా నవీకరణ చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. జిల్లాలో విద్య, వైద్య, తపాలా శాఖ, బ్యాంకింగ్ రంగంలో ఆధార్ నమోదుకు కిట్స్ అందజేశామని, అవి సక్రమంగా పనిచేస్తున్నాయా పరిశీలించి మెషినరీ సమస్య, సాంకేతిక సమస్యలు, మానవ వనరుల కొరత ఉన్నట్లు తెలియజేస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ వేణుగోపాల్‌రావు, మీసేవా జిల్లా మేనేజర్ శశికాంత్, ఈడీఎం సందీప్, డాక్టర్ కిరణ్, సీఎస్‌సీ జిల్లా మేనేజర్ రాజు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ విజయ్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడి సమస్యను పరిష్కరించండి

**-ప్రజావాణిలో న్యాయవాది సత్యనారాయణగౌడ్**

ప్రజావాణిలో సమస్యలను వెల్లబోసుకుంటున్న న్యాయవాది సత్యనారాయణగౌడ్

**సదాశివపేట, మార్చి 20, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధులు కోపూరి మొగులయ్య గౌడ్‌కు కేటాయించిన 10ఎకరాల భూమి పట్టాను అందించడంలో కలెక్టర్ కార్యాలయం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని కోపూరి మొగులయ్యగౌడ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, న్యాయవాది కోపూరి సత్యనారాయణగౌడ్ సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో సంగారెడ్డి ఆర్‌డిఓ నాగేష్‌తో న్యాయవాది మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్దించి 75 సంవత్సరాలు గడుస్తున్నా సమరయోదుడకి కేటాయించిన భూమి పత్రాలు, కబ్జా పట్టా పాస్‌పుస్తకాలు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని లేకుంటే మరో స్వతంత్ర ఉద్యమ బాట నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# టిఎస్‌పిఎస్‌సి అక్రమాలపై విచారణ జరిపించాలి

**దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు**


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**దుబ్బాక, మార్చి20, ప్రభాతవాత్త:** పేపర్ లీకేజీ పై మంత్రి కేటీఆర్ అహంకారపూరితంగా మాట్లాడడం సరికాదని, వెంటనే మంత్రి కేటీఆర్ ను మంత్రి పదవి నుండి తొలగించాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రం మార్కెట్ పరిధిలో టిఎస్‌పిఎస్‌సి అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగులు టిఎస్‌పిఎస్‌సిలో అధికారికంగా రిజిస్టర్ చేసుకున్నారు. మొన్నటి పేపర్ లీకేజీ వ్యవహరంతో వీరందరి భవిష్యత్తు ఆగమైందని మండిపడ్డారు. కరీంనగర్ జిల్లాకు చెందిన కేటీఆర్ దగ్గరి నాయకుల కుటుంబ సభ్యులకు ముందుగానే పేపర్ లీకయ్యిందని, అందుకే వారు పరీక్షలు బాగా రాశారని ఆరోపించారు. తెలంగాణ వచ్చిన తొమ్మిదేళ్లు నుండి ఒక్క పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వలేదని విమర్శించారు. వేల కోట్లు పెట్టి సెక్రటేరియట్, ప్రగతి భవన్‌లు కట్ట గానే సరొపోదని తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ఉస్మానియ యూనివర్‌సిటిలో వసతి గృహ నిర్మాణం, విద్యార్థులకు మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. ఓయు చుట్టు నిర్భంద కంచెను వెంటనే తోలగించి విద్యర్థులపై పేట్టిన కేసులను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. రూ. 3లక్షల కోట్ల బడ్జెట్ పెట్టి తెలంగాణను అభివృద్ధి చేస్తున్నమంటున కేటిఆర్‌కి గ్రామాల సర్పంచుల ఆత్మహత్యలు కనబడడం లేదా అని మండి పడ్డారు. తెలంగాణ వీర వనితల పోరాట స్ఫూర్తితో మహిళలు కేసిఆర్ సర్కార్ గద్దు దించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబాటి బాలేష్ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి, ఎంపిటిసి పరికి రవి, మండల బిజెపి అధ్యక్షుడు అరిగె కృష్ణ, నాయకులు మంచ శ్రీనివాస్, షాదుల్ల స్వామి, శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేత

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందచేస్తున్న ఎస్పీ రమణకుమార్

**జహీరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఝరాసంగంలో గత మాసంలో మహాశివరాత్రి పర్వదినాలను పురష్కరించుకుని శ్రీ కేతకిసంగమేశ్వర స్వామి వారికి ఆలయంలో నిర్వహించే జాతర మహోత్సవాల్లో సేవలు అందించిన ఎన్‌సిసి విద్యార్థులకు సోమవారం జిల్లా ఎస్పీ యం రమణకుమార్ ప్రశంసా పత్రాలు అందచేశారు. సోమవారం పట్టణ శివారులోని రంజోల్ గ్రామంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి భక్తులకు సేవలందించిన విద్యార్థులను ప్రశంసిస్తూ ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కళాశాలలో ర్యాగింగ్‌కు అవకాశాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్‌నేరాలపై అవగాహన పొందాలని, గుర్తు తెలియని వారితో ఎలాంటి చాటింగ్‌లు చేయరాదని, వారు పంపే లింక్‌లపై క్లిక్ చేయరాదన్నారు. బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన ఓటిపిలు ఎవరితోనే పంచుకోరాదన్నారు. ఆన్‌లైన్ లోన్ యాప్‌ల నుంచి ఎలాంటి రూణాలు పొందకూడదన్నారు. ఓఎల్‌యక్స్ వంటి వాటిలోన ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు 24 గంటల్లోపు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. చిన్నారులపై నేరాలకు పాల్పడితే పోక్సో చట్టంతో కలిగే ఇబ్బందులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్‌పి వి రఘుఉ, సిఐ తోట భూపతి, ఎస్ఐలు బి పరమేశ్వర్, కె శ్రీకాంత్, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి రథోత్సవాలు

**ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు ఉత్సవాల నిర్వహణ : ఆలయం ముస్తాబు**

ముస్తాబైన కాశీ విశ్వేశ్వర ఆలయం, (అంతర్‌చిత్రంలో) ఆలయంలో కొలువున్న కాశీవిశ్వేశ్వరుడు

**చౌటకూరు, మార్చి 20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో శతాబ్దాల క్రితం వెలిసి నిత్యపూజలందుకుంటున్న శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమాలను నిర్వహించేందుకు ఆలయం ముస్తాబవుతోంది. ఈ నెల 22వ తారీఖు నుంచి 24వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహంచనున్నట్లు ఆలయ కమటి బాధ్యులు పేర్కొన్నారు. 22న ఉదయం ధ్వజారోహణం, అభిషేకం, మధ్యాహ్నం 3 గంటలకు పంచాంచ శ్రావణం, సాయంత్రం 4 గంటలకు బండ్ల తిరుగుట,రాత్రికి స్వామి వారి రథోత్సవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. 23వ తేదీన ఉదయం గోపాల కాల్వలు,, సాయంత్రం పోచమ్మ, దుర్గమ్మ దేవతలకు ఊరి బోనాలు తీయుల, రాత్రికి అగ్ని గుండాలు ఉంటాయన్నారు. 24న మధ్యాహ్నం 3 గంటల నుంచి పాచిబండ్ల తిరుగుల, రాత్రికి రథము తిరిగి వచ్చుట, లంకా దహనము కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. రథోత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ పూజారి తీర్థాల సుబ్రమణ్యం, ఉత్సవ కమిటి బాధ్యులు సూచించారు.

**ఆలయ చరిత్ర**

గ్రామంలో 4 వందల సంవత్సరాల క్రితం శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించినట్లు పురాణాలు ఘోషిస్తున్నాయి. రజాకార్ల సమయంలో ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు కుట్రలు జరుగుతుండగా గుడిని మట్టిలో కప్పేపి ఆలయం ధ్వంసం కాకుండా గ్రామస్థులు కాపాడుకున్నరని తెలుస్తోంది. రజాకార్ల దాడులు ఆగిన సమయంలో గుడిపై కప్పిన మట్టిన తీసేసి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం షురూ చేశారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. అయితే రెండు దశాబ్దాల క్రితం కొందరు పెద్దలు ముందుకు వచ్చి జాతర ఉత్సవాలు నిర్వహించేందుకు చొరవ తీసుకోవడంతో ఆలయంలో నాటి నుంచి ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం నుంచి రథోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారు. మూడు రోజుల పాటు ఆలయంలో నిర్వహించే ఉత్సవాలను తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## నేడు డబుల్ బెడ్‌రూం లబ్ధిదారుల ఎంపిక

**గజ్వేల్, మార్చి 20 (ప్రభాతవార్త):** ఈనెల 21వ తేదీ మంగళవారం గజ్వేల్ పట్టణంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ళ లబ్ధిదారుల ఎంపికకు లాటరీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 10.30 గంటలకు పట్టణంలోని మహతి ఆడిటోరియంలో ఆర్డీఓ ఆధ్వర్యంలో వీడియోగ్రఫీ మధ్య పారదర్శకంగా 1100 డబుల్ బెడ్ రూం ఇళ్ళకు లబ్ధిదా రుల ఎంపికకు లాటరీ తీయడం జరుగుతుందని తెలిపారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ళను పొందేందుకు ఎలిజిబులిటీ జాబితాలో ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు.

# స్వచ్ఛ సిద్దిపేటకు తుది అడుగు వేద్దాం

**మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి**

స్వచ్ఛ సిద్దిపేటకు తొలి అడుగు వేద్దామని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు.సోమవారం రోజున సిద్దిపేట మున్సిపాలిటీ పలు కార్యక్రమాలపై జూమ్ ద్వార వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించిన ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణం రాష్ట్రంలో ఎన్నో నగరాలు,పట్టణాలకు ఆదర్శంగా నిలిచి ఇప్పటికే జాతీయ,రాష్ట్ర స్థాయిలో 20అవార్డులు సాధించి ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు.సిద్ధిపేట పట్టణం అభివృద్ధిలో అధ్యాయన కేంద్రంగా, ప్రగతిని చూసి నేర్చుకోవడంలో ఒక ప్రయోగశాలగా మారిందన్నారు. బాధ్యతతో పని చేయడంలో ఎన్నో అద్భుత విజయాలు సాదించామన్నారు.అదే దిశగా స్వచ్ఛత స్వచ్ఛతవైపు తుది అడుగు వేద్దామని,ప్రజలు చైతన్య వంతులై మరింత చైతన్యం తేవాలని మంత్రి సూచించారు.పట్టణంలో ఎక్కడ కూడా బ్లాక్ స్పాట్‌లు లేకుండా చూడాలని, అందుకోసం అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సహకారంతో బ్లాక్ స్పాట్ రహిత పట్టణంగా సిద్ధిపేటను నిలబెట్టాలన్నారు.బుస్సాపూర్‌లో గల రిసోర్స్ పార్క్‌కి మిక్సింగ్ వేస్ట్ వెల్లకూడదని,పార్కుకు వస్తున్న వాహనాలు సిసి కెమేరాల ద్వార ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు.వార్డు కంపోస్టులు ఇప్పటికి పట్టణంలో 1వవార్డు లింగారెడ్డిపల్లి,2వ వార్డు మందపల్లిలో, 6వవార్డులో,39వ వార్డులో పెంచే దిశగా వెల్లాలని,వార్డు స్థాయిలో సేంద్రీయ ఎరువులు తయారు చేయడం, తయారైన ఎరువులను తక్కువ ధరలకే అమ్మడ ం చేస్తున్నామని ఇది

నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులు

## టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని విధుల నుంచి తొలగించాలి : ఎబివిపి డిమాండ్

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి20 ప్రభాతవార్త:** టీఎస్‌పీఎస్సీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీని నిరసనగా అఖిల భారతీయ విద్యార్థిపరిషత్ మెదక్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మెదక్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి భానుప్రసాద్ మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి అధికార దాహంతో రాజకీయ పార్టీ నాయకుల అండదండటతో డబ్బుల కోసం వివిధ పరీక్షల ప్రశ్నా పత్రాలను లీక్ చేసినట్లు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. పరీక్షలను పకపడ్బంధీగా నిర్వహిస్తామని చెప్పి ఉద్యోగి ప్రవీణ్ ద్వారా పరీక్షల ప్రశ్నా పత్రాలను లీక్ చేయించారన్నారు. నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారని, టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పేపర్ లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు రాజు, గోవర్ధన్, కాజల్, రాజేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### మహనీయుల జయంతి వేడుకలను అధికారికంగా జరపాలి

**-ఎమ్మార్పీటీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్ మాదిగ**

మాట్లాడుతున్న పుర్ర ప్రభాకర్ మాదిగ

**కొల్చారం, మార్చి 20 ప్రభాతవార్త:** బాబు జగ్జీవన్‌రామ్, మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరపాలని కోరుతూ సోమవారం ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీకి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీటీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రామ్, ఏప్రిల్ 10న మాహాత్మ జ్యోతిబాపూలే, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను దేశ, రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించాలన్నారు. దళిత సంఘాలకు సమాచారం అందించాలన్నారు. మెదక్ జిల్లాలో నూతన విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీటీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర లింగం మాదిగ, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గుడ్డి కృష్ణ, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

### టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజీపై బిజెపి నిరసనదీక్ష

నిరసన దీక్షలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

**మెదక్ అర్బన్, మార్చి 20 ప్రభాతవార్త:** రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో టీఎస్‌పీఎస్సీ పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజీపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకంపై నిరసన దీక్ష చేయాలని పిలుపు నివ్వడంతో మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజీకి బాధ్యత వహిస్తూ రాష్ట్ర మంత్రి కేసీఆర్ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రశ్నా పత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలన్నారు. అట్టి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు బానప్పగారి సుధాకర్‌రెడ్డి, నల్లాల విజయ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధుసూదన్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బెండె వీణ, సంతోష్, నవాత్ రాజు, అసెంబ్లీలోని మండల అధ్యక్షులు నాయిని ప్రసాద్, ప్రభాకర్, శంకర్‌గౌడ్, రంజిత్‌రెడ్డి, పోగుల రాజు, చంద్రశేఖర్, శివ, సంగీత, లావణ్య, సతీష్‌పటేల్ పాల్గొన్నారు.

**నర్సాపూర్‌లో...**

**నర్సాపూర్, మార్చి 20.ప్రభాతవార్త:** మా నౌకర్లు మాగ్గావాలే అని డిమాండ్ చేస్తూ నర్సాపూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం బిజెపి ఆధ్వర్యంలో నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి పరీక్షల పశ్నపత్రాల లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ సిఎం కెసిఆర్ క్యాబినెట్ నుండి భర్తరప్ చేయాలన్నారు. అంతేగాక పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.టిఎస్‌పిఎస్‌సి పరీక్షలు రాసిన నిరుద్యోగులు తీవ్రంగా నష్టం కలిగిందని పేర్కొంటు ఆ నిరుద్యోగులకు లక్ష రూపాయిల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలను మభ్యపెడుతున్న బిఆర్ఎస్

**చిన్నశంకరంపేట, మార్చి 20, ప్రభాతవార్త:** సంక్షేమాల పేరుతో రాష్ట్ర ప్రజలను భారస ప్రభుత్వం మోసం చేస్తుందని, రాష్ట్రంలో చేసిన అభివృద్ధి శూన్యం అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెంకట్ గౌడ్ అన్నారు. సోమవారం చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ మండల కేంద్రానికి ఇచ్చిన హామిలను నేరవేర్చలేదన్నారు. ఎన్నికలువస్తే కాని ప్రజలు గుర్తుకురారని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మండలంలో ఇచ్చిన హామిలను ఏరవేర్చాలని డిమాండ్ చేశారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

**చౌడపూర్ మార్చి 20, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మందిపల్ గ్రామ సర్పంచ్ మఠం ప్రమీల చంద్రశేఖర్ సోమవారం గ్రామస్తులతో అభివృద్ధి పనులపై గ్రామ సభ నిర్వహిం చారు.సర్పంచ్ ప్రమీల మాట్లాడుతూ....మందిపాల్ గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ,గ్రామ అభివృద్ధి విషయంలో వెనకడుగు వేయనని తెలిపారు.సోమవారం ఎన్జీఆర్ఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి స్వరూప,ఉప సర్పంచ్ సునీత బాలరాజ్, వార్డు సభ్యులు,బిఆర్ఎస్ మండల యువ నాయకుడు మఠం రాజశేఖర్, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

### గామాల అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యత

**పూడూరు, మార్చి 20, ప్రభాతవార్త :**

గ్రామాల అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని మాజీ వైస్ ఎంపిపి మాణిక్యంగౌడ్ పేర్కొన్నారు. సోమవారం పూడూరు మండలపరిధిలోని కడ్మూరు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన రూ.10 లక్షలతో సిసిరోడ్డు నిర్మాణపు పనులను ఎంపిటిసి యాదమ్మ పోచయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతతో కూడిన రోడ్డు నిర్మించడం వల్ల ఎక్కువ రోజులు మన గలిగే అవకాశం ఉంటుందన్నారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, భీమా,రైతు వేదికలు వంటి కార్యక్రమాలను ప్రదేశపెట్టిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుంద న్నారు.కార్యక్రమంలో నాయకులు బి.పోచయ్య, చుక్కయ్య, అంజయ్యగౌడ్, సత్యనారాయణ, శ్రీహరి, నర్సింలు, లింగమయ్యగౌడ్, రఘు పాల్గొన్నారు.

# గ్రూప్-1 ప్రశ్నావళి లీకులకు బాధ్యుడు కెసిఆర్ కొడుకే..

**-కెటిఆర్‌ను మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలి**

**-మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్**

**వికారాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:**

గ్రూప్-1 ప్రశ్నావళి లీకు లకు బాధ్యుడు కేసీఆర్ తనయుడు కేటీఆర్ అని, వెంటనే మంత్రి వర్గం నుంచి కేటీఆర్ ను బర్తరఫ్ చేయాలని మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ ఏ.చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు బీజేపీ ఆధ్వర్యంలో గ్రూప్ -1 పేపర్ లీకులను నిరసిస్తు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ, పేపర్ తయారయ్యే ప్రదేశం వేరని, ప్రింట్ అయ్యే ప్రదేశం వేరుగా ఉంటుందని, అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలోకి ఎలా వచ్చాయంటూ ఆయన ప్రశ్నించారు. గ్రూప్ -1 పరీక్షల్లో న్యలేని నిజాలు బయటకొస్తున్నాయని, బీఆర్ఎస్ నేతల పిల్లలు, బంధువులు, వారి వద్ద పని చేసే వాళ్ళు గ్రూప్-1 పరీక్షలో క్వాలిఫై అయినట్లు తమకు సమాచారం ఉందన్నారు. జగిత్యాల జిల్లాలోని ఓ మండలంలో 50 మందికి పైగా క్వాలిఫై అయ్యారని, ఒక చిన్న గ్రామంలో 6 మంది క్వాలిఫై అయినట్లు తెలుస్తుందని పేర్కొన్నారు. కేటీఆర్ సన్నిహిత వ్యక్తి ఈ తతంగం నడిపినట్లు విశ్వనీయ సమాచారం ఉందని అన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడిన మంత్రి కేటీఆర్‌ను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం కొడుకు ప్రమేయం ఉన్న నేపథ్యంలో ఆయన నియమించిన సిట్ తో విచారణ ఎలా సాధ్యమవుతుందని అనుమానం వ్యక్తం చేశారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తేనే వాస్తవాలన్నీ వెలుగులోకి వస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. నయీం డైరీ, సినీ తారల

ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్

డ్రగ్స్ తరహాలోనే పేపర్ లీకేజీ కేసు ఽ సైతం సిట్ కు అప్పగించి పక్కదారి పట్టించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. సుమారుగా 40లక్షల మంది నిరుద్యోగులను దగా చేసిన కేసీఆర్ ప్రభుత్వం 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. గ్రూప్-1 పరీక్షల్లో జరిగిన అక్రమాలు, కేసీఆర్ కొడుకు నిర్వాకంపై అతి త్వరలోనే వాస్తవాలు బయటపెడతామని అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు బీజేపీ పార్టీ వారికి అండగా ఉండి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సదానంద్‌రెడి, నాయకులు పాండుగౌడ్, రాజేందర్‌రెడ్డి, రాగవనాయక్, మరాఠి శివప్రసాద్, శంకర్ శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, శ్రీకాంత్, చరణ్ సాయి, మహిళా నాయకులు సుచరితారెడ్డి, శ్రీదేవి, శిరీష పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే పేద ప్రజలకు సంక్షేమ పాలన

**కడ్తాల్,మార్చి 20 ప్రభాతవార్త :**

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్‌గాంధి దేశ వ్యాప్తంగా కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు నిర్వహించిన భారత్ జోడో యాత్రకు మద్దతుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హాత్ సే హాత్ జోడో భారత్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి గడపకు రాహుల్‌గాంధి సందేశాన్ని తీసుకుపోతూ రాహుల్‌గాంధి సందేశాన్ని తీసుకుపోతూ రాహుల్‌గాంధి, రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజల్లోకి తీసుకుపోతూ రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్ల రవికాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కడ్తాల్ మండలం ఎక్వాయపల్లి గ్రామంలో హాత్ సే హాత్ అభియాన్ భారత్ జోడో యాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవికాంత్‌గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధి మాత్రమే ఈ దేశానికి భవిత అని వారు నిర్వహించిన యాత్ర దేశవ్యాప్తంగా భారీ ఎత్తున విజయవంతం అయిందని ఏఐసిసి హామీలు అయిన 500 కె గ్యాస్ తదితర పథకాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి చేపట్టిన యాత్రకు ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల్లో కల్వకుర్తితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని లిక్కర్ స్కాంలో బిడ్డ కవిత, పేపర్ లీకేజీలో కెటిఆర్ పాత్రను సిబిఐ ఎంక్వైరీ ద్వారా తేల్చాలని డిమాండ్ చేశారు. త్వరలో రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర కొనసాగుతుందని మీడియా ముఖంగా తెలిపారు. కాంగ్రెస్ నాయకులని కలుపుకుని కాంగ్రెస్‌ని గెలిపించి రేవంత్‌డ్డి నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. కార్యక్రమానికి కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్యనాయక్ అధ్యక్షత

హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు

వహించారు. అదేవిధంగా ఇటీవల కాంగ్రెస్ పార్టీలో నూతన నియామక కమిటీలకు సన్మానం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాటనర్సింహ, డిసిసి అధికార ప్రతినిధి, ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు బిక్యనాయక్, తలకొండపల్లి మాజీ అధ్యక్షుడు బిక్యనాయక్, తలకొండపల్లి మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్, కల్వకుర్తి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌గౌడ్, నాగర్‌కర్నూల్ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు అదిరాల అన్వేష్‌గౌడ్, కడ్తాల్ మండల అధ్యక్షులు హిరసింగ్, పిఎసిఎస్ డైరెక్టర్ చేగురి వెంకటేష్, రేవంత్‌రెడ్డి, మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు అసిఫ్ అలీ, నరసింహచారి, క్యామ రాజేష్, శబ్బుద్దిన్, భానుకిరణ్, ఇమ్రాన్‌బాబా, వంశి, బోసురవి, విజయ్‌రాథోడ్,నరేష్ ముదిరాజ్, నరేష్ ముదిరాజ్, అన్నెపు వెంకటేష్, అంజి, చోటే, రమేష్, యాదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

**-టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి**

డిఆర్ఓకు వినతిపత్రం అందజేస్తున్న మంచాల మండల రైతులు,టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసి శేఖర్ మామ

**ఇబ్రహీంపట్నం, మార్చి 20,ప్రభాతవార్త:**

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసి శేఖర్ మామ డిమాండ్ చేశారు.సోమవారం మంచాల మండలానికి చెందిన రైతులతో కలిసి రంగారెడ్డి జిల్లా డిఆర్ఒకు వినతీపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.ఈ అకాల వర్షాలకు అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నేలపాలు కావడం చాలా బాధాకారమని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే సంబందిత అధికారులను పంపించి జరిగిన పంటనష్టాన్ని అంచనావేసి తగిన న్యాయం జరిగేవిదంగా చూడాలని కొరారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకుంటే రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు.కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి హతిరాం, దేవ్‌రాం,లచ్చిరాం, దేవ్‌సింగ్, రమేష్, హీరాలాల్, జవహార్‌లాల్,హరియా,గుండమ్మ,ప్రేమ,మంగమ్మ,సునీత,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**దౌల్తాబాద్,మార్చి 20,ప్రభాతవార్త:**

దౌల్తాబాద్ మండలంలోని గుండెపల్లి గ్రామంలో వీరభద్రేశ్వర స్వామి దేవాలయం ఫంక్షన్‌హాల్‌లో సోమవారంరోజు మండలంలోని బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణలో వచ్చేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అని, కార్యకర్తలందర్ని నాయకులు కాపాడుకోవాలన్నారు.బీజేపీకి క్యాడర్ లేదని,బీజేపీ చేస్తున్న అసత్యప్రచారాలను తిప్పి కొట్టాలని,ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో అమలవుతున్న పథకాల గురించి ప్రజలకు వివరించాలని,ఈ పథకాలను కేంద్ర ప్రభుత్వం కాఫీకొడుతుందని అన్నారు.పార్టీకి పునాదులు కార్యకర్తలేనని,వాళ్లను కాపాడుకోవడం స్థానిక నాయకుల బాద్యత అని,కార్యకర్తలు ఎంత బలంగా ఉంటే పార్టీ అంత బలంగా ఉంటుంది,పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్,జడ్పీటీసీ కోట్ల మహిపాల్,వైస్ఎంపీపీ మైపాలిరెడ్డి,మాజీ జడ్పీటీసీ మోహన్‌రెడ్డి,నాయకులు ప్రమోద్‌రావు, నరోత్తంరెడ్డి,శ్రీనివాస్,సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,గ్రామ కమిటి అధ్యక్ష కార్యదర్శులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దామగుండంలో ముగిసిన రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**పూడూరు, మార్చి 20, ప్రభాతవార్త ;**

పూడూరు మండల కేంద్రం సమీపంలో వెలసిన దామగుండం శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోతవాల్లో భాగంగా సోమవారం రుద్రాభిషేకము, చక్రతీర్థము కార్యక్రమాలతో ఉత్సవాలు ముగిశాయి.ఈ సందర్భంగా రంగారెడ్డి, వికారాబాద్,మహబూబ్‌నగర్,సంగారెడ్డి జిల్లాలలోని వివిధ గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మ్రొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం రంగారెడ్డి జిల్లా ఆలూరు గ్రామ భజన మండలి అద్వర్యంలో భజనలు చేయగా,రాత్రి సమయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భజన మండలీలు పాల్గొని శ్రీరాకంచెర్ల వెంకట దాసులవారి సంకీర్తనలు ఆలాపించారు.దీంతో ఆలయం ఆవరణం అంతా శివనామ స్మరణతో మార్మోగింది.ఆలయ కమిటీ అద్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టగా,ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అత్తెల్లి చెంద్రశేఖర్,సర్పంచ్ నవ్యా నర్సింహ్మారెడ్డి,ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు అనంతరాములు,తదితరులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

దామగుండంలో రామలింగేశ్వరస్వామిని దర్శించుకునేందుకు బారులు తీరినభక్తులు

## కొడంగల్‌లో బిజెపి ఆధ్వర్యంలో ధర్నా

**కొడంగల్,మార్చి 20ప్రభాతవార్త**

కల్వకుంట్ల కుటుంబంలో ఒక్కొక్కరు ఒక్కో కుంబకోణాలకు తెరలేపారని బీజేపీ నాయకులు ఆరోపించారు.సోమవారం స్థానిక అంబేద ్కర్ చౌరస్తాలో బీజేపీ నాయకులు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ కాకతీయ,కాళేశ్వరం లాంటి పనుల్లో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడితే సీఎం కూతురు ఎమ్మెల్సీ కవిత లికక్కర్ స్కాం,కుమారుడు మంత్రి కేటీఆర్ గ్రూప్ పరీక్షల లీకేజీలు ఇలా కల్వకుంట్ల కుటుంబం కుంబకోణాల్లో కురుక్కు పోయారని విమర్శించారు.ప్రజల జీవితాలతో చచెలగాటమాడే బీఆర్ఎస్ నాయకులకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.పరీక్షా పత్రాలతో సంభంధం ఉన్న ప్రతి ఒక ్కరు రాజీనామా చేయాల ని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నారాయణపేట్ జిల్లా

కొడంగల్‌లో ధర్నలో పాల్గొన్న బిజెపి నాయకులు

ఉపాధ్యక్షులు మదన్,సీనియర్ నాయకులు పున్నంచంద్,మోహన్‌రావు,చంద్రప్ప,కూర వెం కటయ్య,కుంద్రు

## పనిచేస్తున్న విఆర్ఎలకు మాత్రమే జీతాలు చెల్లించాలి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

పనిచేస్తున్న వీఆర్ఏలకు మాత్రమ జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లె కలెక్టర్ నారాయణ రెడ్డి తహసీల్దార్లను ఆదేశించారు.సక్రమంగా విధులు నిర్వహించే విఆర్ఎలను ఇబ్బంది పెట్టకుండా,విధులకు హాజరుకాని విఆర్ఏలకు జీతాలు నిలిపివేసి వారిపై తగు చర్యకై ఆర్డివోలకు నివేదికలు సమర్పించాలని కలెక్టర్ తహసీల్దారులను ఆదేశించారు.

## శేరిగూడ గ్రామంలో బోనాలు

నాగవల్లి బోనాల వేడుకల్లో ఒగ్గు కళాకారులు

**శంకర్‌పల్లి, మార్చి 20, ప్రభాతవార్త :**

శంకర్‌పల్లి మండలం శేరిగూడ గ్రామంలో మల్లన్న ఆలయంలో నాగవల్లి బోనాలను సోమవారం గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఒగ్గు కళాకారులచే ఒగ్గు కథ వినిపించారు. గ్రామస్థులు స్వామి వారికి నైవేద్యాలను సమర్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణ, ఉపసర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు నర్సింలు, ఉపాధ్యక్షులు చీర శ్రీనివాస్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

### యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

**-ఎంపిపి పూడుగుర్తి మల్లేశం**

పూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో మైనార్టీ రుణాలకోసం లబ్దిదారులను లాటరీ పద్ధతిన ఎంపిక చేస్తున్న ఎంపిపి మల్లేశం తదితరులు

**పూడూరు, మార్చి 20, ప్రభాతవార్త :**

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపిపి పూడుగుర్తి మల్లేశం పేర్కొన్నారు.సోమవారం పూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో మైనార్టీ కార్పోరేషన్ క్రింద రుణాల మంజూరికోసం ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులను లాటరీ పద్ధతిన ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మైనార్టీ కార్పొరేషన్ క్రింద 18 యూనిట్లకు గాను మంజూరీ అయిన రూ.24 లక్షల రుణాలకోసం మండలంలో 377 మంది మైనార్టీలు ధరఖాస్తు చేసుకున్నారని వివరించారు.ఇందులో 8మంది మహిళలను,10మంది పురుషులను లాటరీ పద్ధతిన ఎంపిక చేసినట్లు తెలిపారు.మిగతా వారికి భవిష్యత్తులో వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చెసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మలిపెద్ది మేఘమాలగుప్తా,ఎంపిడిఓ ఉమాదేవి,పలు శాఖల అధికారులు,వివిధ గ్రామాల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం

ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**బొంరాస్‌పేట్,మార్చి20,ప్రభాతవార్త ః**

బొంరాస్‌పేట్ మండలం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ పార్లమెంట్ అబ్జర్వర్ మెట్టుకాడి శ్రీనివాస్,రాష్ట్ర మహిళానాయకురాలు సావిత్రి,అనసూయ అధ్వర్యంలో సోమవారం నాడు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని మదన్‌పల్లి,మదన్‌పల్లితాండ,బురాన్‌పూర్ గ్రామాల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్న

ఆంజనేయులుకు నియామకపత్రం అందజేస్తున్న జంగం ప్రశాంత్

## హ్యూమన్ రైట్స్ అడ్వకేసి సొసైటీ మండల అధ్యక్షుడిగా ఆంజనేయులు

**మర్కుక్, మార్చి 20 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన పోయిల ఆంజనేయులు హ్యూమన్ రైట్స్ అడ్వకేసి సొసైటీ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సికింద్రాబాద్ బోయిగూడలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆర్‌టిఐ హ్యూమన్ రైట్స్ అడ్వకేసి సొసైటీ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌టిఐ హ్యూమన్‌రైట్స్ అడ్వకేసి సొసైటీ ఫౌండర్, అధ్యక్షుడు జంగిలి ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవానికి కుసుమ కవితతో పాటు వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, లీగల్ అడ్వైజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంగిలి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజల్లో చట్టంపై అవగాహన కలిగించాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ ప్రశ్నించడం మొదలుపెట్టినప్పుడే తమ సమస్యలు పరిష్కారానికి మార్గం చూపుతాయన్నారు. ఈ సందర్భంగా మండల సొసైటీ నూతన అధ్యక్షుడిగా పోయిల ఆంజనేయులు, ఉపాధ్యక్షునిగా పాతూరు గ్రామానికి చెందిన నర్సింలులను నియమించారు. అలాగే గజ్వేల్ డివిజన్ ఉపాధ్యక్షునిగా రెప్పల స్వామి, డివిజన్ జాయింట్ సెక్రటరీగా చింతకాయల స్వామిని నియమించారు. అనంతరం మండల అధ్యక్షుడు పోయిల ఆంజనేయులు మాట్లాడుతూ నాపై నమ్మకంతో సొసైటీ అధ్యక్ష పదవి బాధ్యతలు ఇచ్చిన సొసైటీ అధ్యక్షుడు ప్రశాంత్, జిల్లా జాయింట్ సెక్రటరీ కుంట సత్యంకు ధన్యవాదాలు తెలిపారు.

## పేపర్ లీకేజీ వెనుక బిఆర్ఎస్ నేతల హస్తం

**-ఎపి రాష్ట్ర హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి**

మాట్లాడుతున్న బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

**హుస్నాబాద్ రూరల్, మార్చి 20, ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ వెనుక బిఆర్ఎస్ నాయకుల హస్తం ఉందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మెన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపుమేరకు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన దీక్ష చేపట్టారు. దీక్షలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాడ శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డితో పాటు బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి, నియోజకవర్గనాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎపర్ లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లీకేజీ, ప్యాకేజీ ప్రభుత్వం వెంటనే గద్దెదిగాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ లక్ష్మారెడ్డి, నాయకులు జనగామ వేణుగోపాల్‌రావు, కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, కోమటి స్వర్ణలత, మ్యాదరబోయిన వేణు యాదవ్, బత్తుల శంకర్, విద్యాసాగర్, గొల్లపల్లి వీరాచారి, ఖమ్మం వెంకటేశం, గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

## 'కంటివెలుగు' దేశానికే ఆదర్శం : ఆకుల రజిత వెంకన్న

కంటివెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న

**హుస్నాబాద్ టౌన్, మార్చి 20, ప్రభాతవార్త :** కంటి వెలుగు దేశానికే ఆదర్శం అని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. సోమవారం పట్టణంలోని 10వవార్డులో వార్డు కౌన్సిలర్ గోవింద్ రవితో కలసి కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటివెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ పెరుక భాగ్యరెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ నాగరాజు,వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడండి : బాల్‌నర్సయ్య

**కొండపాక, మార్చి 20, ప్రభాతవార్త :** ప్రభుత్వ భూమిని కజ్జాదారులనుంచి కాపాడలని సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య సోమవారం తహసీల్దార్ రామేశ్వర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వానాథ్‌పల్లి-రవీంద్రనగర్ గ్రామ పంచాయతీ పరిధిలో సర్వేనంబర్ 271/10లో ఒక ఎకరం భూమి సర్కార్ ఖాతాలో ఉంది, అట్టి భూమిలో కొంతమంది పాట్లు చేసి అమ్మడం, వ్యవసాయం కింద తన సొంత అవసరాలకు వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఇండ్లులేని నిరుపేదలకు పంపిణీ చేయాలని అయన కోరారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకొని యేడల సిపిఎం పార్టీ తరపున గుడిసెలు వేసి భూమిని నిరుపేదలకు అందించడం జరుగుతుందని ప్రభుత్వన్ని హెచ్చరించారు.

## గోసన్‌పల్లిలో సామాజిక తనిఖీ గ్రామ సభ

గ్రామ సభలో మాట్లాడుతున్న గ్రామ సర్పంచ్

**దుబ్బాక, మార్చి 20, ప్రభాతవాత్త:** మండల పరిధిలో గోసన్‌పల్లి గ్రామంలో సర్పంచ్ దొండడి లక్ష్మి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో సామాజిక తనిఖీ గ్రామ సభ సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో గత సంవత్సరం నుండి జరిగిన ఉపాధి హమీ పథకంలో భాగంగా గ్రామంలో జరిగిని అభివృద్ధి పనులపై చర్చించడం జరిగింది. గ్రామాభివృద్ధికి గ్రామంలో ప్రతి ఒక్కరి సహకరించి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిచేసుకుందమన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి పోలబోయిన లక్ష్మినారాగౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రావన్ కుమార్, ఆడిట్ అధికారి రంజీత్, ఉప సర్పంచ్ అంబాటి దుర్గస్వామిగౌడ్, వార్డు సభ్యులు, ఎఎన్ఎం జ్యోతి, ఆంగన్‌వాడి టీచర్లు బాగ్యమ్మ, కల్పన, వెలుగు సిఏ వర్సవ్వ, టిఏ పర్షరాములు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఆస్కె నర్సింలు, గ్రామ పెద్దలు దొండడి తిరుపతి రెడ్డి, మాడ్గుల నర్సింలు, వైద్య సిబ్బంది చెరుకు బాల్ రాజ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**కొండపాక, మార్చ 20, ప్రభాతవార్త :**

పేదలకు అండగా సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని ఎంపిపి ర్యాగల్ల సుగుణ దుర్గయ్య అన్నారు. సోమవారం అంకిరెడ్డిపల్లికి చెందిన దొమ్మట బాబుకు రూ॥ 49 వేల, తలపాక మల్లేశంకు రూ॥ 45 వేల, దేవర నవ్య రూ॥ 25 వేల, దూలం నర్సింలు రూ॥ 14 వేల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమం లో పిఏసిఎస్ డైరెక్టర్ నల్మాస్ వెంకటేశం, ఉప సర్పంచ్ జటిగామ నర్సింగరావు, నాయకులు రాశుల నరేందర్, రాసుల యాదంరావ్, సాన్వాల అనందం, కార్యదర్శి స్వామినాథ్‌రెడ్డి, తెలు యాదగిరి, సన్వాల నరసయ్య, రవి, జక్కుల లింగం, సత్తయ్య, బాలయ్య, సాయిబాబా పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే

**హుస్నాబాద్, మార్చి 20, ప్రభాతవార్త**

విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ ఆయుష్ ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులకు న్యూట్రిషియన్ కిట్, రాగి లడ్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బాలికలు ఆరోగ్యంగా ఉండేందుకు సిఎం కేసీఆర్ ఆలోచన మేరకు ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని 10కి పది జీపీఏ సాధిస్తే ఇదే పాఠశాలలో ఇంటర్ ,డిగ్రీ కోర్సులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతీ రోజు వ్యాయామంతోపాటు యోగా చేయాలని సూచించారు. శిశువు, మహిళా రక్షణ కోసం ప్రభుత్వం కేసీఆర్ కిట్లు, న్యూట్రిషియన్ కిట్లలాంటివి అందిచడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమం అన ంతరం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

యోగా విన్యాసాలు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, జడ్పి వైస్‌చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి, ఎంపిపి లకావత్ మానససుభాష్, వైస్ చైర్మెన్ అయిలేని అనిత శ్రీని వాస్‌రెడ్డి, కౌన్సిలర్లు భూక్య సరోజన,బొజ్జ హరీష్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మమత,ఆయుష్ డాక్టర్ సుజాత, ఫార్మాసిస్టు రాజమణి, బ్రహ్మచారి, జె కవిత తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే**

హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో రెండుకోట్లతో నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంతో పాటు రెండుకోట్లతో నిర్మించిన ఉమెన్స్ మేనేజ్‌మెంట్ హాస్టల్‌ను ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల్లోనే తాత్కాలికంగా నిర్వహిస్తున్న కళాశాలను నూతనంగా నిర్మించిన భవనంలోకి మార్చబోతున్నామని,విద్యార్థులు చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు ఇదివరకే పూర్తిచేశామని ఇంకా ఎలాంటి అవసరాలు ఉన్నా వెంటనే కల్పిస్తామన్నారు.

**ఇండోర్ స్టేడియాన్ని సందర్శించిన ఎమ్మెల్యే...**

పట్టణ కేంద్రంలో రూ 1కోటితో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మించిన భవనాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అనంతరం పట్టణంలోని ఎల్లమ్మ చెరువు సుందరీకరణ

# డిఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించాలి

**గజ్వేల్, మార్చి 20 (ప్రభాతవార్త):**

2008 సంవత్సరంలో డిఎస్సీ పరీక్షలు రాసిన అభ్యర్థుల విషయంలో కోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం గజ్వేల్‌పట్టణంలోని అంబేద్కర్ భవనం ముందు మహాధర్నా నిర్వహించారు. 33 జిల్లాల అభ్యర్థులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పటి నుండి నలుగురు ముఖ్యమంత్రులు మారినా మాకు న్యాయం జరగడంలేదని, గజ్వేల్ నుండి మా గోడును సిఎం దృష్టికి తీసుకెళ్తే మాకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. కోర్టు తీర్పుకు లోబడి ఆంధ్ర రాష్ట్రంలో ఉద్యోగాలు ఇచ్చారని, మెరిట్ ప్రకారం వచ్చిన మాకు ఎందుకు ఇవ్వరని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు జిఒల వల్ల మెరిట్‌లో వచ్చి ఉద్యోగాలు రాక 14 సంవత్సరాల నుండి నరకయాతన

గజ్వేల్‌లో మహాధర్నాలో కూర్చున్న డిఎస్సీ అభ్యర్థులు

అనుభవిస్తున్నామన్నారు. సిఎం కెసిఆర్ మానవతా దృక్పథంతో మాపై దయ ఉంచి ఉద్యోగాలు ఇప్పించాలని కోరారు.

**కాంగ్రెస్, బిజెపి పార్టీలు, ప్రజాసంఘాల మద్దతు**

రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన డిఎస్సీ 2008 బిఎడ్ అభ్యర్థులు సోమవారం మహాధర్నా నిర్వహించగా వారికి సంఘీభావంగా బిజెపి రాష్ట్ర నాయకుడు నలగామ శ్రీనివాస్,బాగారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాయిని యాదగిరి, ఎన్ఎస్ యుఐ రాష్ట్రకార్యదర్శి రాచకొండ ప్రశాంత్, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్‌తో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాలు పిఆర్‌టియు మండల అధ్యక్షుడు వేమారెడ్డి, నాగరాజు, టిపిటిఎఫ్ నాయకులు ఎ.రాంచంద్రం, రాజులు, ఎల్లయ్య, ఎంఈఎఫ్ నాయకులు చేబర్తి యాదగిరి, నాగభూషణం, యుటిఎఫ్ నాయకులు అలీ, సిఐటియు నాయకులు గోపాలస్వామి, సందబోయిన ఎల్లయ్యలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2008 బిఎడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌నాయక్, ఫరీద్, యాదన్న, భాస్కర్, సుజాత, ప్రమీల, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లీకేజీ పాపం ప్రభుత్వానిదే

**బిజెపి జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి**

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

లీకేజీ పాపం బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.సోమవారం రోజున బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపుమేరకు పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తాలో లీకేజీకి నిరసనగా పార్టీశ్రేణులతో కలసి దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీకేజీ కేసులో అరెస్టు చేసిన వారిని కస్టడీలోకి తీసుకుని విచారించ కుండానే ఇద్దరివల్లే పేపర్ లీక్ అయిందంటూ మంత్రి కేటీఆర్ ఎలా నిర్ధారి స్తారని ప్రశ్నించారు. టిఎస్‌పిఎస్‌సిలో ఔట్‌సోర్సింగ్ ఉగ్యోగికి కీలక బాధ్య తలు అప్పగించడంతోనే అసలు రహస్యం దాగిఉందన్నారు. గ్రూప్1లో బిఆర్ ఎస్ నాయకుల పిల్లలు, బందువులే క్వాలిఫై కావడం అనుమానాలకు తావుని స్తుందన్నారు. లీకేజీ మంత్రి కేటీఆర్ సహకారంతోనే జరిగిందని ఆరోపించారు. ఈ విషయంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, రామచంద్రారావు, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారెడ్డి, పర్శరాములు, కుమారస్వామి, రాజు, యాద మల్లు, వెంకటేశం, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు**

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తామని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ ఆత్మీయ సమ్మేళనాల జిల్లా ఇంచార్జీ బోడకుంట వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాల్లో పది గ్రామాలను ఒక యూనిగా చేసి సమావేశాలు నిర్వహిస్తామన్నారు. సమ్మేళనాల్లో నాడు నేడు జరిగిన అభివృద్ధిని వివరించబోతున్నామన్నారు.ఈ సందర్భంగా నిర్వహించబోయో సమ్మేళనాలు ఏప్రిల్ 20లోగా ముగించాలని పార్టీ నిర్ణయించిందని తెలిపారు.ప్రతిపక్షాలు చిన్న విషయాన్ని కూడా భూతద్దంలో పెట్టి చూపిస్తున్నాయని విరుచుకుపడ్డారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రానికి ఏం చేసిందో సమాదానం చెప్పాలన్నారు.టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీలో మంత్రి కేటీఆర్ పాత్ర ఉందని బండి సంజయ్ ఆరోపణ హాస్యాస్పదంగా ఉందన్నారు.గుజరాత్‌లో ఇప్పటి వరకు ఎన్నిసార్లు పేపర్ లీకేజీ అయిందో ఒక్కసారి గుర్తుచేసుకోవాలన్నారు.పార్టీ ఆదేశాల మేరకు వచ్చే అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14ను ఘనంగా నిర్వహిస్తామని, 25న పార్టీ జెండా ఆవిష్కరణ ఉంటుందని,27న పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించబోతున్నామన్నారు. అంతేకాకుండా జూన్ 1న అమరవీరుల స్మారక చిహ్నం ప్రారంభిస్తామని రెండున విద్యార్థి విభాగం కార్యక్రమాలు ఉంటాయన్నారు.

## హుస్నాబాద్ మండలంలో విలీనమైన అక్కన్నపేట రెవెన్యూ గ్రామాలు

**హుస్నాబాద్, మార్చి 20, ప్రభాతవార్త :** ఇంతకాలం నూతన మండలంగా కొనసాగిన అక్కన్నపేట మండలంలోని రేగొండ,గౌరవెల్లి,కేశవాపూర్,జనగాం గ్రామాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హుస్నాబాద్ మండలంలో విలీనం చేస్తూ జీవో జారీ చేసింది.ఇందుకు సంబందించి 59ని ప్రభుత్వం ప్రకటించంది. ఈ మేరకు రాష్ట్ర ముక్యమంత్రి కేసీఆర్‌కు,మంత్రి హరీష్‌రావుకు హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## ముంపు బాధితులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించిన ప్రభుత్వం

**హుస్నాబాద్, మారి ్చ 20, ప్రభాతవార్త :**

గౌరవెల్లి ప్రాజెక్టులో ముంపు బాదితులైన 185 మంది ఎస్టిలకు ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక ప్యాకేజీ కింద ఎస్టి కార్పోరేషన్ నిధుల నుండి ఒక్కో కుటుంబానికి 8లక్షల రూపాయల చొప్పున సోమవారం సాయంత్రం మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్,రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావుకు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**దుబ్బాక, మార్చి 20, ప్రభాతవాత్త:** మండల పరిధిలో చికోడు గ్రామానికి చెందిన అమృతోజి శ్రీనివాస్ చారి ఇటీవలే గుండెపోటుతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని చీకోడు ఎంపిటిసి లచ్చమ్మగారి రాంరెడ్డి సోమవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట గాయకుడు కమ్మరి నర్సింలు, గ్రామ పెద్దలు కొంగరి ఎల్లారెడ్డి, ఆమృతోజీ సుదర్శన్, ఇనుప రాజనర్సు, కాసారం రమేష్, దామోదర్, మంద లక్ష్మారెడ్డి, భూపాల్ రెడ్డి, దాసరి రాజిరెడ్డి ఉన్నారు.

## మెదక్ పట్టణంలో ఇంటింటికీ టిడిపి

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి 20 ప్రభాతవార్త:** టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ ఆదేశాల మేరకు సోమవారం మెదక్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏకే.గంగాధర్‌రావు ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియజేశారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏకే. గంగాధర్‌రావు మాట్లాడుతూ తెలంగాణలో నిరుద్యోగుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైందని, కేసీఆర్ పాలనలో ఉద్యోగాల నోటిఫికేషన్లే లేవని, ఒకవేళ వేసినా ఏదో సాకుతో భర్తీ చేయడం లేదన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అప్జల్, బొజ్జ పవన్, కరీం, లక్ష్మణ్ యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జెడ్పీటీసీ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం

**శివ్వంపేట, మార్చి20 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన మున్సిపాలిటీ పరిధి తూప్రాన్ పట్టణంలో అమావాస్య అన్నదానం వితరణ ఏర్పాటు చేయనున్నారు. ఇంటర్నేషనల్ ఆర్య వైశ్య ఫెడరేషన్ పిలుపు మేరకు ఈ కార్యక్రమానికి పబ్బా మహేష్‌గుప్త శ్రీకారం చుట్టడం జరిగింది. ఇదవరకే ఆర్య వైశ్యులు శివ్వంపేట మండల జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్తను కలిసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉంది. ఈ మహోత్తర కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని మహేష్‌గుప్త విజ్ఞప్తి చేశారు.

## మంత్రి కెసిఆర్, ఎమ్మెల్సీ కవితలను కలిసి ఆత్మ కమిటీ చైర్మన్

**శివ్వంపేట, మార్చి 20 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని సిఎం కేసీఆర్ నివాసం వద్ద సోమవారం రాష్ట్ర మంత్రి కేటీఆర్‌తోపాటు ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మెదక్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి మరింత చెందిందని మంత్రి కేటీఆర్ ఈ సందర్భంగా అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆత్మ కమిటీల పక్షాన రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేయాలని నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డికి మంత్రి కేటీఆర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి ఉన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి తదితరులు

# ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలి

**ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**బెజ్జంకి, మార్చి20, ప్రభాతవాత్త:** మండల పరిధిలో స్థానికంగా ఉన్న శ్రీలక్ష్మినర్సింహస్వామి దేవాలయ అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన పాలక వర్గం సభ్యులు కృషి చేయాలని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో ఎర్పాటు చేసిన దేవాలయ నూతన కమిటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారానికి ముఖ్య అతిధిగా ఆయన హాజరై నూతన కమిటీ అధ్యక్షుడు బండారి రాములుగౌడ్, కమిటీ సభ్యులను శాలువతో సన్మానించి మాట్లాడారు. వచ్చె నెలలో శ్రీ లక్ష్మినర్సింహస్వామి జాతరను నూతన కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా, రాజకీయాలకు అతీతంగా నిర్వహించాలని, ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం పలు అభివృద్ధి పనుల నిమ్మితం కోటి రూపాయాలను మంజూరి చెయ్యడం జరిగిందన్నారు. గత ఆలయ కమిటీ హయంలో అప్పులే ఎక్కువగా ఉన్నాయని, భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే ఆలయంలో అప్పులు ఉండడం విడ్డూరమన్నారు. నూతన ఆలయ కమిటీ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని, దేవుడికి సేవ చేసే ఆవకాశం అందరికి రాదని అవకాశం వచ్చిన వారు భక్తి శ్రద్ధలతో దేవునికి సేవ చేసి సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మాల, సర్పంచ్ ద్యావనపల్లి మంజూల, ఎంపిటిసి గుబిరే శారధ, ఎఎంసి ఛైర్మన్ కచ్చు రాజయ్య, కో ఆప్షన్ సభ్యులు కాపాల మహిపాల్ రెడ్డి, ఆయ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**అరుంధతి కళ్యాణ మండపం నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**

మండల కేంద్రంలో నూతనలంగా రూ.1కోటి రూ. 10 లక్షలతో నిర్మిస్తున్న అరుంధతి కళ్యాణ మండపం నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరిశీలించారు. గుత్తేదారులతో మాట్లాడుతూ త్వరితగతిన పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో బేగంపేట గ్రామానికి చెందిన పలువురికి సిఎం సహాయ నిధి చెక్కులను అందించారు.

## సబ్ కోర్టు సాధించేవరకు నిరసనలు చేస్తాం

**-బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థసారథిరాజు**

**గజ్వేల్, మార్చి 20 (ప్రభాతవార్త):** సబ్ కోర్టు సాధించే వరకు న్యాయవాదులందరం కలిసి పోరాటం కొనసాగిస్తామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థసారథిరాజు పేర్కొన్నారు. సోమవారం రెండవ రోజు కోర్టులో నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సబ్ కోర్ట

ఎద్దుమైలారంలో పంటలను పరిశీలిస్తున్న ఏఓ

## ఎద్దుమైలారంలో పంటల పరిశీలన

**కంది, మార్చి 20, ప్రభాతవార్త:** ఇటీవల కురిసన ఈదురు గాలులు, వడ గండ్లతో కురిసిన వర్షాలకు దెబ్బదితన్న పంటలను మండల వ్యవసాయ అధికారి సోమవారం పరిశీలించారు. మండలంలోని ఎద్దుమైలారం గ్రామాన్ని వ్యవసాయ అధికారులు, రైతులతో ఏఓ పంట చేనులకు చేరుకుని వర్షాలకు నష్టపోయిన వివరాలను సేకరించారు. ఎద్దుమైలారం గ్రామంలో రైతులు సాగు చేస్తున్న ఉల్లిగడ్డ, బంతిపూలు, జొన్న, గోదుమ తదితర పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించినట్లు ఏఓ వివరించారు. కార్యక్రమంలో ఆత్మకమిటి చైర్మన్ క్రిష్ణగౌడ్, రైతులు పాల్గొన్నారు.

### పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం

**మనూర్, మార్చి 20, ప్రభాతవార్త:** మండల పంచాయితీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని సోమవారం మండల పంచాయితీ అధికారి సమక్షంలో ఎన్నుకున్నారు. సంఘం మండల శాఖ అధ్యక్షులుగా యండ ఇమ్రాన్, ఉపాధ్యక్షులుగా జె రఘురాం, అసోసియేట్ అధ్యక్షులుగా బి రమేష్ కుమార్, కార్యదర్శిగా టి సుభాష్, కోశాధికారిగా నరేష్, పబ్లిసిటీ కార్యదర్శిగా బి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డి నర్సింహారెడ్డి, ఇసి సభ్యులుగా నారాయణ, పి అశోక్‌లు ఎన్నికయినట్లు మండల పంచాయితీ అధికారి పేర్కొన్నారు.

## కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరం

కంటి వెలుగు శిబిరం కొనసాగుతున్న దృశ్యం

**సదాశివపేట, మార్చి 20, ప్రభాతవార్త:** పట్టణంలోని 21వ వార్డు ఫయాజ్ నగర్‌లో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని వార్డు కౌన్సిలర్ రేష్మ మోబిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డులోని ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 28వ తారీఖు వరకు వార్డులో శిబిరం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సాతాని శ్రీశైలం, పట్ణ జాయింట్ సెక్రటరీ ముఓబిన్, వార్డు అధ్యక్షులు ఖలీల్‌ప టేల్, వార్డు సభ్యులు సాహెబ్ ఖాజా, ఖదీర్, అబ్దుల్, డాక్టర్ల బృంధం సభ్యులు పాల్గొన్నారు.

## యూనియన్ కార్యాలయం ప్రారంభం

యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న చంద్రశేఖర్

**సదాశివపేట, మార్చి 20, ప్రభాతవార్త:** పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్ఎఫ్ కేపిఎస్ బికెఎస్ పార్టీ కార్యాలయాన్ని కేపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తగొల్ల చంద్రశేఖర్‌రావు ఆదివారం రాత్రికి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ కర్మాగారంలో జరగబోయే వేతన ఒప్పందం కొరకు సంగారెడ్డి శాసన సభ్యులు తూర్పు జయప్రకాశ్‌రెడ్డి, బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో కార్మికుల శ్రేయస్సుకై పలు అంశాలపై చర్చించినట్లు చంద్రశేఖర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కెపిఎస్ యూనియన్ బాధ్యులు బోనకుర్తి మల్లేశం, నారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, శివరాం, జనార్ధన్, ఆంజయ్య, విఠల్, శ్రీనివాస్‌చారి, బికేఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ధనరాజు, హనుమయ్య, గోపాల్, ముకుందం, బందయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మిల్లెట్ మ్యాన్ అంత్యక్రియలు

డిడిఎస్ డైరెక్టర్ పివి సతీష్‌కు అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

**జహీరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** మిల్లెట్ మ్యాన్‌గా పేరు గడించిన డక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డిడిఎస్) డైరెక్టర్ పివి సతీష్‌కు సోమవారం కన్నీటి వీడ్కోలు పలికారు. గత కొంత కాలంగా అనారోగ్యానికి గురికావడంతో హైద్రాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో సతీష్ చికిత్సలు అందుకుంటూ ఉండగా ఆదివారం తిరిగిరాని లోకాలకు చేరిపోయిన విషయం పాఠకులకు విధితమే. సోమవారం పట్టణ శివారులోని పస్తాపూర్‌లో డిడిఎస్ కార్యాలయ వ్యవసాయ క్షేతంఓ మహిళా సంఘాలు, సతీష్ అభిమానులు, పట్టణ ప్రముఖులు కన్నీటి వీడ్కోలు పలికారు. పివి సతీష్ డిడిఎస్ అభ్యున్నతికి, మహిళా రైతుల సాధికారతకు, పాత పంటల సంరక్షణకు చేసిన త్యాగాలపై ప్రజలు నెమరేసుకున్నారు.

## భార్యతో గొడవపడ్డాడు.. ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు

**చౌటకూరు, మార్చి 20, ప్రభాతవార్త:** భార్యతో గొడవ పడిఇంట్లో ఎవరికి చెప్పా పెట్టకుండా యువకుడు ఇంట్లో నుంచి వెళ్లిపోయిన సంఘటన ఈ నెల 18వ తారీఖున మండల కేంద్రమైన పుల్‌కల్‌లో చోటు చేసుకుంది. పుల్కల్ ఎస్ఐ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బెస్త సాయికుమార్ (26) ట్రాక్టర్ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 18న తన భార్య కవితతో గొడవ పడి తన సెల్ ఫోన్‌ను ఇంట్లో వదిలేసి తనకు చెందిన ద్విచక్ర వాహనంపై రాత్రి 10 గంటలకు ఎవరికి చెప్పాపెట్టకుండా వెళ్లిపోయాడన్నారు. బంధువులు, సన్నిహితుల వద్ద ఆచూకి కోసం వెతికినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. సోమవారం సాయికుమార్ తండ్రి బెస్త శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## పోలీసు శాఖపై అవగాహన

**సదాశివపేట, మార్చి 20, ప్రభాతవార్త:** సోషల్ యాక్టివిటీస్‌లో భాగంగా సోమవారం పట్టణంలోని గ్రూప్ ఆఫ్ రావూస్ పాఠశాల విద్యార్థులను పట్టణంలోని పోలీసు ఠాణాకు తరలించి పోలీసుల పనితీరుపై అవగాహన కల్పించారు. ఠాణాకు చేరుకున్న విద్యా ర్థులతో సిఐ నవీన్‌కుమార్ సాదరంగా ఆహ్వానించి రేపటి భావి భారత పౌరులన విద్యార్థులు పోలీసుల విధులపై అవగాహన ఉండటం ఎంతో అవసరం అన్నారు. పోలీసు స్టేషన్ రౌండ్ ద క్లాక్‌గా ప్రజలకు అందుబాటులో ఉంటుదని గుర్తు చేశారు. సమస్యలకు ఓర్చి ప్రజలకు సేవలందిస్తున్న శాఖ పోలీసు శాఖ అని పేర్కొన్నారు. సమస్యలు వస్తే 100కు డయల్ చేయా లని సూచించారు. డయల్ 100 ప్రముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల బాధ్యులు, విద్యార్థులు ఉన్నారు.

# నీటి సమస్యలను పట్టించుకోని భగీరథ అధికారులు

### అంగన్‌వాడి కేంద్రాలపై కరువైన పర్యవేక్షణ
### సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆరోపణ

**పుల్కల్, మార్చి 20, ప్రభాతవార్త:** గ్రామాల్లో తాగునీటి సమస్యల నెలకొన్నా మిషన్ భగీరథ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని మండల ప్రజాప్రతినిధులు ఆరోపించారు. ఎంపిపి అధ్యక్షులు పట్లోళ్ల చైతన్య విజయభా స్కర్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు తమ తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఏకరవు పెట్టారు. గడిచిన నాలుగైదు రోజులుగా ఉమ్మడి పుల్కల్ మండలానికి మంచి నీటి పథకాల ద్వార నీటి సరఫరా కాక ప్రజలు అవస్థలు పడుతున్నారని సర్పంచ్‌లు బక్కారెడ్డి, కిష్టారెడ్డి, పి నర్సింహారెడ్డి, బి శ్రీనివాస్‌రెడ్డి, డప్పూర్ శ్రవణ్‌కుమార్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి ఎద్దడి విషయమై ఏఈఈ నిజామోద్దిన్‌కు ఫోన్ చేసినా ప్రయోజనం ఉండదని వారు ఆవేదన చెందారు. అంగన్‌వాడి కేంద్రలపై సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ కరువైందని ఎంపిటిసి సభ్యులు డి దుర్గయ్య, ఎన్ రవిలు ఆరోపించారు. కేంద్రంలో పౌష్టికాహారం చిన్నారులకు ఏమేరకు అందిస్తున్నారో సైతం తెలియచేయడం లేదని మండి పడ్డారు. ఉపాధి హామి పనుల కోసం గతంలో కూలీలు పోటీ పడేవారిని, నేడు

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ఆ పరిస్థితి లేకుండా పోయిందని, కూలీలలకు గిట్టుపాటు లేకపోవడంతోనే పనులపై కూలీలు ఆసక్తి కనబర్చడం లేదన్నారు. ప్రజలు చిరిద్యానాలను తినడం అలవాటు చేసుకోవాలని, ఈ ఏడాదిని కేంద్రం మిల్లెట్ ఇయర్‌గా ప్రకటించిందని గుర్తు చేశారు. విద్యుత్ తీగలు వేలాడుతున్నా ట్రాన్స్ అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరించడం తగదని ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించి సమస్యలను పరిష్కరించాలని ఎంపిపి అధ్యక్షులు చైతన్య విజయభాస్కర్‌రెడ్డి విద్యుత్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు గాజులు వీరేందర్, ఎంపిడిఓ మధులత, అధికారులు శశికాంత్, లక్ష్మీప్రసాద్, రాజయ్య, కిష్టయ్య, సంతోస్, శివలక్ష్మి పాల్గొన్నారు.

కాలనీ వాసులను సమస్యలను అడిగి తెలుసుకుంటున్న రోజాబాల్‌రెడ్డి

## వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్

**పటాన్‌చెరు, మార్చి20 ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కేబీఆర్ కాలనీ, 8వ వార్డు వైఎస్ఆర్ కాలనీల్లో మున్సిపాలిటీ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో కలిసి కాలనీల్లో పర్యటించి నెలకొన్న సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రాజేందర్ కుమార్, కౌన్సిలర్ వి. బీరప్ప, ఏఈ శ్రీకాంత్, ఇన్విరాల్మెంట్ ఇంజనీర్ సాయి కిరణ్‌రెడ్డి, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ వినోద్, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రశాంత్, మెప్మా పర్సన్ సబిత, కాలనీ వాసులు జనార్ధన్, మహిళలు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు ఎల్‌వోసీ పత్రాలు అందజేత

బాధితులకు ఎల్‌వోసీ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, మార్చి20 ప్రభాతవార్త:** మెరుగైన వైద్య సహాయం నిమిత్తం లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారాం మంజూరైన ఎల్‌వోసీ పత్రాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేశారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీనగర్ కాలనీకి చెందిన తిరుపతిరెడ్డి అనే వ్యక్తి గుండె ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు బాధితుడికి ప్రభుత్వం ద్వారా మంజూరైన 2 లక్షల 50 వేల రూపాయల ఎల్‌వోసీ పత్రాలను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి సమంక్షంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి బాధత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వి. హనుమంత్‌రెడ్డి, కౌన్సిలర్ గోపాలమ్మ, స్థానిక నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి. వరప్రసాద్‌రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పండగ పూట దుకాణాలకు ఇబ్బందులు కల్లించవద్దు



సిఐని కలిసిన మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షులు షేఖ్‌గౌస్ దృశ్యం

**సదాశివపేట, మార్చి 20, ప్రభాతవార్త:** రానున్న రుంజన్ పర్వదినాలను పురష్కరించుకుని పట్టణంలోని ముస్లిం వీదులను పరిశుభ్రంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని మజ్లీస్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ సదా శివపేట అధ్యక్షులు షేఖ్ గౌస్ మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రం అందచేశారు. సోమవారం షేక్ గౌస్ మున్సిపల్ కమీషనర్‌ను, సిఐ నవీన్‌కు మార్‌లను వేరు వేరుగా కలిసి పండగ పూల తీసుకోవా ల్సిన జాగ్రత్త లపై వివరించారు. పండగ సందర్భంగా దుకాణాలను త్వతిర గతిన మూసూయాలంటే ఒత్తిడి తేకుండా చూ డాలని వినతి చేశారు. కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి సయ్యద్ అర్షద్, కౌన్సిలర్ ఖుద్దూస్ ఖురేషి, అబ్దుల్ వాజిద్, అబ్దుల్ రహీమ్, మోయిజ్, కోశాధికారి ఖుర్షుద్, నాయకులు ఇటియాజ్, ముయిజ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజిని నిరసిస్తూ నిరసన తెలుపుతున్న బిజెపి నాయకులు

## సంగారెడ్డిలో బిజెపి నాయకుల నిరసన

**సంగారెడ్డి టౌన్, మార్చి 20, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజి, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో సోమవారం భారతీయ జనతా పార్టీ నాయకులు నిరసన దీక్ష కార్యక్రమాలు నిర్వహించారు. బిజెపి అసెంబ్లి ఇంచార్జి రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్త బస్టాండ్ నటరాజ్ సినిమా థియేటర్ వద్ద నిరసన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేవ్వర్‌రావు దేశ్ పాండే మాట్లాడుతూ గ్రూప్ 1 ప్రశ్న పత్రాలు లీకేజితో నిరుద్యోగులు ఆశాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం నీళ్లు చల్లినట్ల యిందని మండిపడ్డారు. పేపర్ లీకేజి బాధ్యులను అదుపు లోకి తీసుకునేందుకు సిబిఐ ఎంక్వయిరీ చేయించాలని, ప్రభుత్వ వైఫల్యానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మంత్రి తారాక రామారావులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో యు వత కోసం ఉద్యోగాల కోసం పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో బిజెపి అసెంబ్లి కన్వీనర్ ఎ విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు పోచారం రాములు, కొండాపురం జగన్, హనుమంత్‌రెడ్డి, మందుల నాగరాజు, కసిని వాసు, మాణిక్‌రావు, రవిశంకర్, శ్రీనివాస్, పవన్, దోమల విజయ్ కుమార్, పాపన్న, యెల్లన్న, శ్రీకాంత్, నరిన్, రాకేష్ గౌడ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### జహీరాబాద్‌లో..

నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకుల దృశ్యం

**జహీరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** టీఎస్‌పిఎస్‌సి గ్రూప్ 1 పేపర్ లీకేజిని నిరసి స్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు సోమవారం నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌లో ఆర్టీసి బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలపు మేరకు జిల్లా పార్టీ అధ్యక్ష లు నరేందర్‌రెడ్డి సూచన మేరకు జిల్లా అధికార ప్రతినిధి సుదీర్‌కుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పేపర్ లీక్ బాధ్యలను కఠినంగా శిక్షించాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ అసింబ్లి కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, నాయకులు రామచందర్, శ్రీనివాస్‌గౌడ్, సుధీర్‌బండారి, శ్రీనివాస్‌గుప్తా, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

### జిల్లాలో మొదటి స్థానంలో సదాశివపేట మున్సిపల్
### -మెమోంటో అందజేసిన రీజినల్ మేనేజర్

మున్సిపల్‌కు రీజినల్ మేనేజర్ మెమోంటో అందజేస్తున్న దృశ్యం

**సదాశివపేట, మార్చి 20, ప్రభాతవార్త:** స్త్రీ నిధి రుణాలను ఇప్పంచడంతో పాటు 100 శాతం తిరిగి చెల్లింపులు ఉండటంతో సదాశివపేట పురపాలక సంఘం మొదటి స్థానంలో ఉందని స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ అన్నారు. జిల్లాలోని ఆయా మున్సిపల్ పరిధిలో స్త్రీ నిధి రుణాలను ఇప్పించడం, తిరిగి వసూలయ్యేలా చూడటంలో సదాశివపేట మున్సిపల్ మొదటి స్థానం ఆక్రమించిందని, అందుకు అభినందిస్తూ రీజినల్ మేనేజర్ బాధ్యులకు మెమోంటో, పత్రాలను అందించి అభినందించారు. మున్సిపల్ కమీషర్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్, స్త్రీ నిధి ఆర్ఎం, అసిస్టెంట్, ముఎప్మా టిఎంసి, సిఓ, పట్టణ ఆర్‌పిలు, ఓబిలు పాల్గొ న్నారు.

## కో-ఆప్షన్ సభ్యుడి తండ్రిని పరామర్శించిన ఎమ్మెల్యే

**మనూర్, మార్చి 20, ప్రభాతవార్త:** హైద్రాబాద్ బంజారా హిల్స్‌లోని సెంచురి ఆసుపత్రిలో అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి చికిత్స అందుకుంటున్న మండల కో-ఆప్షన్ సభ్యులు సలీం తండ్రి గౌసోద్దిన్‌ను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఎమ్మెల్యే ఆసుపత్రికి చేరుకుని గౌసోద్దిన్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులకు అడగి తెలుసుకుని మంచి చికిత్స అందించాలని డాక్టర్‌లను ఎమ్మెల్యే సూచించారు. ఖేడ్ పట్టణానికి చెందిన మహమ్మద్ రషీద్ జూబ్లిహిల్స్‌లోని అపోలో అస్పత్రిలో చికిత్స అందుకుంటున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించి ఆరోగ్య స్థితిగదులపై అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వెంట నాయకులు సతీం, కర్రా రమేష్ చౌహాన్ తదితరులు ఉన్నారు.

## 24న నిరసనను విజయవంతం చేయాలి
### -టిపిటిఎఫ్ నాయకుల పిలుపు

**మనూర్, మార్చి 20, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ట్రెజరీలలో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల ఆర్థిక పరమైన బిల్లులను వెంటనే ఖాతాల్లో భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ వినతి చేశారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమానికి ప్రతి ఉపాధ్యాయులు విధిగా హాజరై సమస్య పరిష్కారానికి తమ వంతు సహకారం అందించాలన్నారు. ట్రెజరీ కార్యాలయంలో మంజూరుకు నోచుకోకుండా మూలుగుతున్న అనేక బిల్లులు వెంటనే మంజూరు కావాలంటే ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో సంగారెడ్డికి చేరుకుని నిరసన కార్యక్రమంలో పాలుపంచుకోవాలని సూచించారు.

## కంగ్టిలో రాజేంద్ర మహాస్వామీజీకి తులాభారం

**కంగ్టి, మార్చి 20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంగ్టిలో ఈ నెల 18వ తారీఖు నుంచి కొనసాగుతున్న శ్రీ సద్గురు యల్లాలింగేశ్వర జీవన చరిత్ర కార్యక్రమం అట్టహాసంగా సోమవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమాన్ని పురష్కరించుకుని గ్రామానికి శివయోగి డాక్టర్ మురుఘ రాజేంద్ర మహాస్వామిజి హాజరుకాగా గ్రామ భక్తులు భక్తి శ్రద్దలతో శోభాయాత్రలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి పాదపూజ, తులభారము,స్వామి వారి ఆశీర్వచన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామివారిని దర్శించుకుని ఆశీర్వచనాలు పొందారు. పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు శ్రీ యల్లాలింగేశ్వర భక్త మండలిబాధ్యులు పేర్కొన్నారు.

### షాపూర్‌లో పంటలను పరిశీలించిన ఎఈఓ

**నాగల్‌గిద్ద, మార్చి 20, ప్రభాతవార్త:** ఇటీవల కురిసన వర్షాలకు నష్టపోయిన పంటలను సోమవారం వ్యవసాయ విస్తీర్ణ అధికారి పరిశీలించారు. మండలంలోని మోర్గి క్లస్టర్ పరిధిలోని షాపూర్ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. రైతులు పండిస్తున్న జొన్న పంటను పరిశీలించారు. క్లస్టర్ పరిధిలోని ఆయా గ్రామాల్లో 40 ఎకరాల్లో జొన్న పంట నష్టపోయినట్లు పేర్కొన్నారు. గ్రామంలో పంట నష్ట వివరాల నివేదికలను జిల్లా ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందన్నారు. గ్రామ సర్పంచ్, రైతులు అశోక్, రవికుమార్ తదితరులతో కలిసి పంటలను ఏఈఓ పరిశీలించారు.

### ఘనంగా నోటి ఆరోగ్య దినోత్సవం

**సదాశివపేట, మార్చి 20, ప్రభాతవార్త:** పట్టణంలోని సెయింటర్ ఆంధోనీస్ హై స్కూల్‌లో సోమవారం ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంగారెడ్డి ఎంఎన్ఆర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్ నేతృత్వంలో 15 మంది డాక్టర్లు పాల్గొని పాఠశాలలో విద్యను అందుకుంటున్న 2వందల మంది విద్యార్థులకు నోటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు తమ నోటిని శుభ్రంగా ఉంచుకోవాలని, నోటి శుభ్రతకు పాటించాల్సిన పద్దతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నాం
### మండల సభలో సర్పంచ్‌ల ఆవేదన

మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి వెంకటనర్సింగరావు తదితరులు

**నర్సాపూర్, మార్చి 20.ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి వెంకటనర్సింగరావు అధ్యక్షతనలో మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా జరిగింది.ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు ఆయా శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు.ముందుగా ఆయా శాఖలకు చెందిన అధికారులు వారి శాఖల ద్వార గ్రామాలకు అందిస్తున్న సేవలను వివరించారు. దీంతో ప్రజాప్రతినిధులు కలుగజేసుకొని అభ్యంతరాలను వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్ శాఖ ఏఈ స్వామిదాస్ మాట్లాడుతుండగా సర్పంచ్‌లు జితేందర్‌రెడ్డి వెంకటలక్ష్మి, శ్రీరాములు, శివకుమార్ ,శ్రీశైలం విజయబాస్కర్‌రాజు తదితరులు కలుగ జేసుకొని ప్రభుత్వం ఆదేశించిన పనులు క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్‌యార్డు నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసినా ఇప్పటి వరకు అట్టి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటు, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక సతమతమవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిదంగా ఎక్సైజ్ శాఖ ఎస్ఐ అరుణ మాట్లాడుతున్న సమయంలో సర్పంచ్‌లు జితేందర్‌రెడ్డి ,వెంకటలక్ష్మి, శ్రీరాములు, శివకుమార్, శ్రీశైలం విజయబాస్కర్‌రాజు తదితరులు కలుగ జేసుకొని గ్రామాల్లో బెల్టు షాపులు విచ్చలవిడి కొనసాగుతున్న ఎక్సైజ్ అధికారుల జాడ లేదన్నారు.ఎక్సైజ్ అధికారులు అంటేనే గ్రామాల్లో ఎవ్వరికి తెలియని పరిస్థితి ఉందని అన్నారు.గ్రామాల్లో యువకులు మధ్యం సేవించడంతో గోడవలు అవుతున్నాయని తెలిపారు.ఇప్పటి కైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి గ్రామాల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్టు షాపులను అరికట్టాలని వారు సర్వసభ్య సమావేశంలో కోరారు. తహాశీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతున్న సమయంలో పెద్దచింతకుంట గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ కలగజేసుకొని గ్రామంలో కొందరు ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నప్పటికి రెవెన్యు అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.వెంటనే రెవెన్యు అధికారులు స్పందించి కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని స్వాదీన పరుచుకోవాలని శివకుమార్ తహాశీల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం సమర్పించారు. ఈ మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్‌పి సిఈఓ శైలేష్‌కుమార్ మాట్లాడుతూ అధికారులతో చర్చించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వచ్చేవిదంగా చూస్తానని హామీ ఇచ్చారు. అదేవి దంగా గ్రామాల్లో బెల్టు షాపులను ఎక్సైజ్ అధికారుల సందర్శించి అరికట్టాలని ఎక్సైజ్ ఎస్ఐ అరుణను ఆదేశించారు. అంతేగాక నర్సా పూర్ నుండి మెదక్ వెళ్ళె ప్రధాన రహదారికి ఇరుప క్కల నాటిన మొక్కలు ఎండిపోయాయని వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రా గౌడ్, ఎంపిడిఓ మార్టిన్ లూథర్, తహాశీల్దార్ ఆంజనేయులు, ఎఫ్ఆర్ఓ అంబర్ సింగ్ మండల సర్పంచ్‌లు , ఎంపిటిసీలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటిలో అవినీతిపై నిగ్గుతేల్చిన కౌన్సిలర్లు,బిఆర్ఎస్ నాయకులు

### ఇష్టానుసారంగా ఇంటి నెంబర్లు కేటాయింపు, సిబ్బంది నియామకం ఉద్రిక్తత వాతావరణంలో సిబ్బందిని పరేడ్ చేయించిన అధికారులు

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 20,ప్రభాతవార్త:** జిల్లా కేంద